విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 18, మార్చి 2025

స్పందన పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయండి : ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని ఎస్పీ పి.జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. భార్యా భర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాల అంశాలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ డి.వి.రమణ మూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు

అగ్ని ప్రమాదంపై విచారణ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ వ్యవసాయ శాఖ డివిజన్ కార్యాలయంలో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగి రికార్డులు, ఫర్నిచర్ కాలిపోయాయి.. ఈ ఘటనపై ఉన్నత స్థాయి అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఆర్ఎస్ఎస్ఎల్, ఫోరెన్సిక్ పోలీసులు క్లూస్ టీం సభ్యులు పరిశీలించి నమూనాలను సేకరించారు. కార్యాలయంలో ఉన్న రికార్డులు తదితర అనేక అంశాలను వ్యవసాయ శాఖ ఏడిఏ పద్మజాను అడిగి తెలుసుకున్నారు.

బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-గుత్తి : స్థానిక అనంతపూర్ రోడ్డులో ఆర్టీసీ స్టాప్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో హెడ్ క్లర్క్ శ్రీపాదా, మున్సిపల్ కమిషనర్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి వి.నిర్మల మాట్లాడుతూ జెడ్ వీరారెడ్డి కాలనీలో 200 కుటుంబాలు, వెయ్యి మంది ప్రజలు నివసిస్తున్నారని, వర్షం వచ్చినా ఎండలు ఉన్న ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు వృద్ధులు గర్భిణీ స్త్రీలు మహిళలు నిలబడడానికి రోడ్డుపై చాలా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. హెడ్ క్లర్క్ శ్రీపాద.. కమిషనర్ జబ్బర్ మియాతో మాట్లాడి బస్‌స్టాప్ మంజూరు చేస్తామని తెలియజేశారు. సెంటెక్స్ ట్యాంకులు, వీధిలైట్లు వేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు మల్లేష్,మహిళా సంఘం నాయకురాలు కవిత, పాల్గొన్నారు.

పెన్న అహోబిలం దేవస్థానానికి కూలర్స్, విద్యుత్ సామగ్రి అందజేత

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ కెనరా బ్యాంకు బ్రాంచ్ వారు సోషియల్ రెస్పాన్సి బిలిటీ గ్రాంట్ ద్వారా పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి రాబోవు వేసవికాలంలో జరగనున్న బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని భక్తాదుల సౌకర్యార్థం సుమారు రూ.2 లక్షల విలువచేసే రెండు టెంటో ఫైటర్ (150 లీటర్ల సామర్థ్యం ఉన్న) కూలర్స్, దేవస్థానంలో కరెంటుకు సంబంధించి ఫ్లడ్‌లైట్స్, వైరింగ్ తదితర మెటీరియల్‌ను సోమవారం ఆలయ కార్యనిర్వహణ అధికారి రమేష్ బాబుకు అందచేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ జి.వి.కిషోర్, బ్యాంకు సిబ్బంది బి.రంగనాథ్, విజయ్ .ఆలయ సిబ్బంది దీపక్. తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

విశాలాంధ్ర, యాడికి : ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిల్వ ఉన్న చెత్త దిబ్బలు, మురుగు నీటి నిల్వల గురించి ఈఓఆర్డి శశికళతో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు చర్చించారు. సోమవారం హెక్టార్ కంట్రోల్ ఇష్యూస్ రైస్ చేసిన తర్వాత సెక్రెటరీ లాగిన్‌లోకి చేరిన తర్వాత సెక్రెటరీ దాన్ని క్లీన్ చేయించడం జరుగుతుంది కావున ప్రతి ఒక్క సచివాలయం ఏఎన్ఎం రైస్ చేసిన వ్యక్తార్ కంట్రోల్ ఇష్యూను పంచాయతీ సెక్రెటరీ తప్పక తెలుపమని తెలిపారు. ఏమన్నా పెండింగ్ ఉండనవి సెక్రటరీకి చెప్పి పూర్తి చూపించాలని తెలిపారు. కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు మేం సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ ఏఎన్ఎం మరియమ్మ పాల్గొన్నారు.

పోటీని దీటుగా ఎదుర్కోవాలి

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: కంపెనీల పోటీతత్వాన్ని దీటుగా ఎదుర్కొని ఉద్యోగ నియామకాలను అందిపుచ్చుకోవాలని జేఎన్టీయూఏ ఇంజనీరింగ్ కళాశాల (అనంతపురం) ప్రిన్సిపల్ ఆచార్య పి చెన్నారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంటెక్, ఎంసీఏ విద్యార్థులకు రీజనింగ్, ఆప్టిట్యూడ్ పరీక్షల సన్నద్ధతపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. పాఠ్యాంశాల అంశాలతో పాటు పరిశోధన అన్వేషణ, అధ్యయనం, ఆలోచనల అమలు, విభిన్న రంగాలలో తమదైన ప్రతిభను చాటాలన్నారు. కోర్సుతో పాటు పోటీ పరీక్షలపై నిరంతర కృషి, సన్నద్ధత, స్నేహితుల సమస్య ఐక్యతతో విజయ శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రాంగణ నియామకాల అధికారి డాక్టర్ జే.శ్రీనివాసులు పాల్గొన్నారు.

18న గుండు నాగప్ప పూజ

విశాలాంధ్ర, కూడేరు : మండల పరిధిలోని, కోర్రకోడు, చోళ సముద్రం గ్రామాల మధ్య వెలిసియున్న గుండు నాగప్ప స్వామి మండల పూజ ఈనెల 18న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల కోర్కెలు తీర్చు మహాశివుడు మెడలో వెలిసియున్న నాగేంద్రుని రూపంలో కొన్ని శతాబ్దాల క్రితం కొర్రకోడు, చోళ సముద్రము గ్రామాల మధ్యన వెలసినాడు. స్వామి వారిని దర్శించుకోవడానికి అనంతపురం జిల్లాలోని అనేక గ్రామాలతో పాటు, కర్నాటక రాష్ట్రం నుండి వేల సంఖ్యలో ఏటా శ్రావణమాసంలో నాగల చవితిని పురస్కరించుకొని మహిళా భక్తులు తరలివచ్చి విశేషంగా పూజిస్తారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం చూపండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటకు స్థలం చూపాలని స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట సోమవారం అంబేద్కర్ సేన, దళిత, గిరిజన హక్కులు సాధన సమితి నాయకులు సాకే రమేష్, కె.సి పవన్, ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. తహసీల్దార్ మునివేలు జోక్యం చేసుకోని విగ్రహం ఏర్పాటుకు హైస్కూల్ ప్రాంతంలో స్థలం ఇస్తామని ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నాయకులు ఉమేష్, వన్నూరుస్వామి, సురేష్, రామాంజనేయులు పాల్గొన్నారు

సవీరా హాస్పిటల్ అవినీతిపై ప్రజా సమస్యల వేదికను దిగ్బంధించిన సిపిఐ

విచారణకు ఆదేశించిన కలెక్టర్

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం: అనంత నగరంలోని సవీరా కార్పొరేట్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ వర్తింప చేస్తూనే రోగుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేయటాన్ని నిరసిస్తూ సోమవారం నగర సిపిఐ ఆద్వర్యంలో కలెక్టరేట్‌లో జరుగుతున్న ప్రజా సమస్యల వేదికలోనే వందలాది మంది జిల్లా అధికారుల సమక్షంలోనే సిపిఐ నాయకులు ఆధారాలతో కలెక్టరు దృష్టికి ఆసుపత్రి బాగోతాన్ని తీసుకెళ్లారు. రెండు నెలల క్రితమే సవీరా కార్పరేట్ ఆసుపత్రి అవినీతిపై విచారించి చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా రెవిన్యూ అధికారి దృష్టికి తీసుకెళ్లిప్పటికీ ప్రయోజనము లేకపోగా అధికారులు సవీరా కార్పరేట్ హాస్పిటల్ వారికే వత్తాసు పలకడం దుర్మార్గ చర్యలను నగర సిపిఐ కార్యదర్శి ఎన్.శ్రీరాములు కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. అనంత నగరానికి చెందిన సుజాత గత రెండు నెలల క్రితం గుండె జబ్బుతో సవీరా కార్పరేట్ ఆసుపత్రిలో చేరి ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేస్తామని చెప్పి చికిత్స చేస్తూనే ఆరోగ్య శ్రీ సరి పోదని అదనంగా డబ్బులు కడితేనే వైద్యం చేస్తామని సిబ్బంది చెప్పడంతో ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది కదా అని అడగడంతో రోగి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని శ్రీరాములు కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న, సవీరఆస్పత్రి యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళన కారుల నుండి కలెక్టరు వినతిపత్రం స్వీకరించి సవీరా హాస్పిటల్‌పై వారం రోజులలో చర్యలు ఉంటాయని కలెక్టరు సిపిఐ నాయకులకు గట్టి హామి ఇవ్వడంతో సిపిఐ నాయకులకులు ఆందోళన విరమించారు.

ముందుగా కలెక్టరేట్ ప్రధాన గేటు ముందు సిపిఐ నగర సహాయ కార్యదర్శి బి.రమణయ్య అధ్యక్షతన దాదాపు గంటపాటు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు మాట్లాడుతూ.. రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సవీర హాస్పిటల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని గత రెండు నెలల నుండి ఆందోళన చేస్తున్నప్పటికీ అధికారులు ఆసుపత్రిపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకే కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టామని వెల్లడించారు. ఎంతసేపటికీ ధర్నా జరిగే ప్రదేశానికి రానందుకు ప్రజా సమస్యల వేదికలోకి సిపిఐ నాయకులు, కార్యకర్తలు చొచ్చుకుపోయి బైఠాయించారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కె.అల్లిపీరా, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొత్రేష్, నాయకులు ఎలుట్ల నారాయణస్వామి, గదిలింగ, జయలక్ష్మి, చందుబాష, ఈడిగ ప్రసాద్, సుందరాజు, రజాక్, శీనా రాజు, ఆచారి, నాగప్ప, ఖాజా, లక్ష్మినారాయణ, హాజీవలి, ఖాజామొహిద్దీన్, ఈశ్వరయ్య, పెర్రర్ కాలనీ సూరి, యశోదమ్మ వైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాస్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల రక్షణకు నూతన సమగ్ర చట్టాన్ని అమలు చేయాలి

కౌలు రైతు సంఘం నేతలు

విశాలాంధ్ర- బ్యూరో అనంతపురం: కౌలు రైతుల రక్షణ కోసం నూతన సమగ్రమైన కౌలు చట్టాన్ని అమలు పరచాలని సోమవారం జిల్లా కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు వీటి రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్ళ పాల రామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రాము ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరును కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారు. ప్రొఫెసర్ రాధాకృష్ణ కమిటీ అధ్యయనం మేరకు 32 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని ఇందులో ఎటువంటి భూమిలేని పేద కౌలు రైతులే 8 లక్షల మంది దాకా ఉన్నట్లు అధ్యయనంలో ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం 2019 లో నిబంధనలు ఉండడంతో భూమి యజమానులు ఎవరు సంతకం పెట్టడానికి ముందుకు రావడం లేదని ఈ కారణంగా కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారని కలెక్టరు దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. కౌలు రైతులు పండించిన పంటలు కూడా మద్దతు ధరలు దక్కకపోవడంతో సాగు చేసే రైతు అప్పుల్లో కూరుకుపోయి తీర్చే మార్గం లేక కౌలు రైతులు అతి చిన్న వయసులోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కౌలు మిత్ర గ్రూపులు ఏర్పాటు చేసి వడ్డీ రాయితీ పంట రుణాలు అందించాలని భూమి లేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20వేల రూపాయలు పెట్టుబడి సహాయం అందించాలని కౌలు రైతులు పండిస్తున్న అన్ని రకాల పంటలకు ఉచిత భీమా పథకాన్ని వర్తింపజేసి ప్రీమియం మొత్తాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలని వారు డిమాండు చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఎన్.గోపాల కృష్ణ, కౌలు రైతుల సంఘం నాయకులు ఆదినారాయణ, హనుమన్న, గోవిందు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులు గమ్యాన్ని అన్వేషించాలి..

వనరులను సద్వినియోగం చేసుకోవాలి మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్

విశాలాంధ్ర-జెఎన్టియుఏ : విద్యార్థుల గమ్యాన్ని తల్లిదండ్రులు అన్వేషించాలని మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్ పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో మొదటి సంవత్సరం చేరిన విద్యార్థులు పనితీరుపై తల్లిదండ్రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంజనీరింగ్‌లో కలల స్వప్నాన్ని నెరవేర్చుకునేందుకు ఉన్న వనరులను సద్వినియోగం, మానసిక పరివర్తనం, విజ్ఞానంపై పట్టు, మార్గదర్శకం, చెడు వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు విద్యార్థులపై నిఘా నేత్రంతో అధ్యయనం చేస్తూ ఉండాలని కోరారు. లక్ష్యం వైపు అడుగులు వేస్తూ.. ప్రతి విజయ శిఖరాలను అధిరోహించేందుకు తోడుగా కళాశాల ఎల్లవేళలా సహాయ, సహకారాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ చంద్రమోహన్, సుబ్బారావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలకు వైద్యులను నియమించండి..

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యులను నియమించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..సోమవారం సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రాలకు వైద్యులను నిర్మించాలని తాసిల్దార్ రజాక్ వలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ పట్టణంలోని ట్రైలర్స్ కాలనీ, పాతకోట, అంబేద్కర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు దాదాపు రెండు సంవత్సరాల నుండి వైద్యులు లేక పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పేద, మధ్య తరగతి ప్రజలు జీవనం కొనసా గించాలంటే ఉపాధి పనులు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. నిత్యావసరకులు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు లేక పేద, మధ్య తరగతి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళితే టోకెన్ ఫీజు, రక్త పరీక్ష తదితర ఫీజుల పేరుతో దాదాపు రూ.1000ల నుండి రూ.1500ల వరకు ఖర్చవుతుంది. కావున అధికారులు, ప్రజా నాయకులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమైక్య సంఘం అధ్యక్షుడు సాలవేముల సూరి, సిపిఐ నాయకులు నాగార్జున, నాగేంద్ర ఏఐటీయూసీ నాయకులు వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-డీ.హీరేహాల్ : మండలంలోని స్కూలులో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఎస్సై గురు ప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ రంగారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు..

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-శింగనమల : ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల నియోజకవర్గంలోని శింగనమల, నార్పల, గార్లదిన్నె మండలాలో ఎవరైనా ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శింగనమల సీఐ కౌలుట్లయ్య హెచ్చరించారు. శింగనమలలో సర్కిల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేసిన అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు, తప్పు చేసిన ఎలాంటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పండుగ, పబ్బాలలో సాంప్రదాయ క్రీడల పేరుతో దౌర్జన్యాలకు, ముఖ్యంగా గ్రామాలలో పేకాట, మట్కా, జూదం, పందేలు నిర్వహిస్తే నిర్వాహకులపై ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని సూచించారు. యువకులు ఆన్లైన్ గేముల్లో జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలి

సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-గుంతకల్: అనేక రాష్ట్రాలు, దేశాలతో ముడిపడిన పరిశ్రమ విశాఖ ఉక్కును 11 సంవత్సరాల నుండి ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రవేటీకరణ చేయాలని స్పీడ్ పెంచిందని.. తక్షణమే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి అన్నారు. స్థానిక అజంత సర్కిల్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు..ఈ కార్యక్రమానికి అధ్యక్షత గౌస్ వ్యవహరించారు. అనంతరం నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి బి మహేష్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్, టిడిపి, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడడం పరిపాటి అయ్యిందని ఎద్దేవా చేశారు. 73 లక్షల టన్నుల ఉత్పత్తిని, 43 లక్షల టన్నుల ఉత్పత్తికి తగ్గిస్తున్నారంటే పరిశ్రమను ప్రైవేటీకరణానికి పూనుకున్నట్లు మనకు అర్థమవుతోంది అన్నారు. 5000 కోట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం తాకట్టు పెట్టడానికి ప్రయత్నం చేస్తుందని.. ఇప్పటికే 600 మంది పర్మినెంట్ కార్మికులు వీఆర్ఎస్ తీసుకొని పోయేలా చేశారని, మరింత మంది పోవడానికి సిద్ధమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. 1700 రోజులుగా కార్మిక, రాజకీయ పార్టీలు ఉద్యమాలు చేస్తున్నా పరిస్థితిలో మార్పు లేదన్నారు. గతంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉక్కు పరిశ్రమ ఉద్యమాల్లో ప్రైవేటీకరణను వ్యతిరేకించారని, ఆయన కేంద్రంతోమాట్లాడి ఉత్పత్తిని పెంచి కార్మిక సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య , వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర ,రైతు ఎన్కోటాల శాఖ కార్యదర్శి ఉమర్ బాషా, యువజన సంఘం నాయకులు నందకిషోర్, బాబి, ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, పుల్లయ్య, సిపిఐ నాయకులు వెంకట నాయక్, వినోద్, నూర్‌భాషా, మధు బాబు, గడ్డం భాష, నాగార్జున, పృథ్వి నాగరాజు, పకీరప్ప కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..

విశాలాంధ్ర-అనంతపురం : ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఏఐవైఎఫ్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం అనంతపురం ఏఓ అలెగ్జాండర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కొత్రేష్ మాట్లాడుతూ ఎన్డీఏ నూతన ప్రభుత్వంపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన నిరుద్యోగులు.. ఖాళీలు భర్తీ చేస్తారని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న తొమ్మిది నెలలు అవుతున్నా నిరాశే మిగిలిందన్నారు. 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని స్వయంగా ప్రభుత్వమే తమ ఎన్నికల ప్రచారంలో చెప్పిందని, ఇంతవరకు నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని హామీ ఊసేలేదన్నారు. 18 క్యాబినెట్ సమావేశాల్లోనూ చర్చించక పోవడం సిగ్గుచేటు అన్నారు. 25 వేల ఖాళీలతో డీఎస్సీ ప్రకటించి ఎస్జీటీ పోస్టులు 180 నుంచి 1000 కి పెంచేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు ఉన్న ఖాళీలు కూడా భర్తీ చేయని పరిస్థితి. రోస్టర్ విధానం వల్ల గ్రూప్ టు విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. వెంటనే జీవో నెంబర్ 77ను రద్దుచేసి గ్రూప్ 2 ఉద్యోగాలను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 107, 108 రద్దు చేసి వైద్య విద్యను అర్హులైన సామాజిక, అణగారిన వర్గాల విద్యార్థులందరికీ అభ్యసించడానికి అందుబాటులోకి తేవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ అవసరం ఉందన్నారు. జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని, మూతబడ్డ 4,500 ప్రాథమిక పాఠశాలలను పునః ప్రారంభించాలన్నారు. గతంలో మూతపడ్డ 4,500 పాఠశాలలను పునప్రారంభం చేసి.. అనంతరం మెగా డీఎస్సీ నిర్వహించాలని, ప్రతి మండల కేంద్రంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలనీ ఉన్నతాధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు కార్య దర్శులు దేవా, ధనుంజయ్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు రాంబాబు నాగయ్య, అభి పాల్గొన్నారు.

రైతు రథం పునరుద్ధరణకు ప్రభుత్వ విప్ కాలువ విజ్ఞప్తి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : రైతు అవసరాలకు అనుగుణంగా మండలానికి 50 రైతు రథాలు (ట్రాక్టర్స్) మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విన్నవించారు. రాష్ట్ర అసెంబ్లీలో సోమవారం రైతు సమస్యలపై ఆయన మాట్లాడుతూ... 2014-19 టిడిపి పాలనలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అధిక ప్రాధ్యాన్యత ఇచ్చామన్నారు. రైతుల సౌకర్యార్థం 113 పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. తరువాతి వైకాపా ప్రభుత్వం వాటిని పక్కనపెట్టి రైతాంగానికి తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. మైక్రో ఇరిగేషన్ కింద డ్రిప్, స్ప్రింక్లర్లపై కేంద్రం సబ్సిడీ రూపంలో ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. దీనివల్ల తక్కువ వర్షపాతంన్న రాయలసీమ ప్రాంత రైతులు ఎక్కువ నష్టపోయారని వివరించారు. పండ్ల తోటల సాగుపై ఎక్కువ ఆధారపడ్డ సీమ రైతులు సాగునీటి కొరత వల్ల డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవసారం చేస్తూ వస్తూన్నారన్నారు. అనంతపురం జిల్లా ప్రజానీకం ఇబ్బందులు గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు 10 ఎకరాలున్నా సరే నిబంధనలు సడలిస్తూ సామాజిక ఫించన్ మంజూరు చేయించారని హర్షం వ్యక్తం చేశారు. సీమ అనావృష్టి పరిస్థితులను గుర్తించి పది ఎకరాల మెట్ట కంటే ఎక్కువున్న రైతులకు కూడా నిబంధనలు సడలించి 90 శాతం డ్రిప్ అమలు చేయాలని కోరారు.

రైతు రథం పునరుద్ధరణ...

కూటమి ప్రభుత్వం అధికారంలో రావడం, రైతు బాంధవుడిగా పేరుపొందిన చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావడంతో పాత పథకాలు పునరుద్ధరింప బడతాయనే విశ్వాసం రైతుల్లో నెలకొందన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాంత్రికరణను ముఖ్యమంత్రి ఎంతగానో ప్రోత్సాహిస్తూ వస్తున్నారన్నారు. ముఖ్యంగా 2014- 19 టిడిపి పాలనలో "రైతు రథం" పథకం ద్వారా సబ్సిడీ పై ట్రాక్టర్లు పంపిణీ చేశామన్నారు. తిరిగి ఈ పథకాన్ని పునరుద్ధరించి వచ్చే వార్షిక సంవత్సరం నుండి మండలానికి కనీసం 50 ట్రాక్టర్లు మంజూరు చేయాలని కోరారు.

భూసేకరణ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం : జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ రహదారులు, ఏపీ ట్రాన్స్‌కో, జెన్కో, రైల్వే, పవర్ గ్రిడ్, తదితర ప్రాజెక్టులకు భూసేకరణపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి, ఎన్.హెచ్ 67, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్కో, రైల్వే, పవర్ గ్రిడ్, ఏపీఐఐసీ, హెచ్ఎన్ఎస్ఎస్, తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూమి అప్పగింత పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణలో నెలకొన్న చిన్నపాటి, ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవా లన్నారు. ప్రత్యేక దృష్టి సారించి జాతీయ రహదారుల పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, తహసీల్దార్ లు హరికుమార్, మోహన్ కుమార్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియజుద్దీన్, ఎన్.హెచ్ పిడి తరుణ్ కుమార్, ఆయా శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అవసరాన్ని అవకాశంగా చేసుకోవద్దు

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను సురక్షితంగా గమ్యం చేర్చే విషయమై జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు పోలీసుల సోమవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల అవసరాన్ని ఆటో డ్రైవర్లు ఆసరాగా చేసుకుని ఎక్కువ మంది పిల్లల్ని ఆటోలో ఎక్కించే ప్రమాదాలు జరిగేటట్లు ఆలోచించరాదని ఆటో డ్రైవర్లను పోలీసులు కోరారు. ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలి. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదు సూచించారు. ప్రయాణికులను ఎక్కించుకునే టప్పుడు.. దించేటప్పుడు రోడ్డుకు పూర్తిగా పక్కకు వెళ్లి ఆపాలని అన్నారు. పరిమితికి మించి విద్యార్థులను లేదా ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోరాదు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా

రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళం

విశాలాంధ్ర-ఉరవకొండ : వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం గ్రామంలో వెలిసిన రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి వివిధ గ్రామాలకు చెందిన భక్తులు లక్ష రూపాయలు విరాళాలను ప్రకటించారు. సోమవారం స్థానిక దేవాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు వారికి తోచిన విధంగా విరాళాలు ప్రకటించినట్లు ఆలయ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 18, మార్చి 2025

జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి

ఆర్డీవోలు నిరంతర పర్యవేక్షణ చేయాలి : కలెక్టర్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి త్రాగునీరు, వడగాల్పులు, పి-4 సర్వే, రీ సర్వే, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలతో, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఈ వేసవిలో వడగాల్పులు, ఎండలు ఎక్కువగా ఉంటాయని, విపత్తుల శాఖ హెచ్చరికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి నీటిఎద్దటి లేకుండా మున్సిపల్ కమీషనర్లు, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. చలివేంద్రాల ఏర్పాటుకు ఆయా ప్రాంతాలను గుర్తించాలన్నారు. కలెక్టరేట్ లోనూ చలివేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. వచ్చే మూడు నెలలు ఎంతో కీలకమని, ఆర్ డబ్ల్యూఎస్, ఈవోపిఆర్డిలు తమ పరిధిలో ఉన్న తాగునీటి వనరులపై పూర్తి సమాచారం కలిగివుండాలన్నారు. త్రాగునీటి సరఫరాలపై ఎక్కడా ప్రతికూల వార్తలు రాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని అందరు ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. పి4 క్యూఆర్ కోడ్ ప్రశ్నావళి సర్వే పూర్తి చేయాలి ఆదేశించారు సిటిజెన్ డెత్ ఆడిట్ రిపోర్ట్,సిటిజన్ ఈ-కేవైసీ మొదలైన అంశాలపై సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే కార్యక్రమం త్వరితగతన పూర్తి చేయాలని తెలిపారు. అన్ని సచివాలయాలలో పిజిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ప్రారంభించబడాలని, ఎంపీడీవోలు, ఎంసిలు, తహశీల్దార్లు పంచాయతీ కార్యదర్శి అడ్మిన్ కార్యదర్శితో సమన్వయం చేసుకోవాలన్నారు. ఐఎస్ లాగిన్‌ల ఫోటోలను అప్‌లోడ్ చేసి బయోమెట్రిక్ తీసువాలని సిబ్బందిని ఆదేశించారు.

పది పరీక్షలు పక్కందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో, శ్రీ సత్యసాయి : పకడ్బందీగా పదోతరగతి పరీక్షలను నిర్వహించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో పుట్టపర్తిలోని ఎనుములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన తాగునీరు, ఇతర వసతులను పరిశీలించారు. వైద్యశిబిరాన్ని సందర్శించారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన మందులను అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పరీక్ష కేంద్రంలో 78 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.

సీపీఐ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-గోరంట్ల : సీపీఐ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలనీ సీపీఐ పెనుగొండ డివిజన కార్యదర్శి శ్రీరాములు, గోరంట్ల మండల కార్యదర్శి సుధాకర్ సహాయ కార్యదర్శులు, సీపీఐ పార్టీ సభ్యులు గోరంట్ల మండల సిఐ బోయ శేఖర్‌కు వినతిపత్రం అందజేశారు, అమడుగూరు మండలం తనకంటివారిపల్లికి చెందిన పసుపులేటూ రమేష్ బాబు అనే వ్యక్తి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శిని, జిల్లా కార్యదర్శిని పార్టీ సభ్యులను సిపిఐ పార్టీని కించపరిచి మాట్లాడాడని మండిపడ్డారు. సిపిఐ పార్టీ ప్రజల కోసం పోరాడేదని, ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజల పక్షాన పోరాటం చేయడమే లక్ష్యమని వెల్లడించారు. సిపిఐని కించపరిచి మాట్లాడుతుంటే పార్టీ శ్రేణులకు ఉడికిపోతున్నది.. తక్షణమే అనుచితంగా మాట్లాడిన వ్యక్తిని అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు రామకృష్ణ, వెంకటేష్, నార్సింపల్లి కృష్ణప్ప, మహేష్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-అమడగూరు:. స్థానిక బస్టాండు వద్ద అత్యంత ప్రమాద కరమైన ఎల్ ఆకారంలో ప్రధాన రహదారి ఉండడంతో బెంగళూరు నుండి మదనపల్లికి, కదిరి నుండి బెంగళూరుకు పోవు ద్విచక్ర, కార్లు, బస్సులు, లారీలు నిత్యం పోతూ వస్తుంటాయి. ఎదురుగా వస్తున్న వాహనాలు ఈ అత్యంత ప్రమాదకర మలుపు వద్ద కనిపించకపోవడంతో పలుమార్లు యాక్సిడెంట్లు జరిగాయి. ఈ ప్రధాన రహదారి గుండా జిల్లా అధికారులు, మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రయాణం చేస్తుంటారు కానీ ఏ ఒక్కరూ ఈ మలుపును గుర్తించి ప్రమాద సూచికలను ఏర్పాటు చేసిన పాపాన పోలేదని స్థానికులు వాపోతున్నారు. గురువారం ఉదయం బెంగళూరు నుండి కారు, కదిరి నుండి ద్విచక్ర వాహనం త్రుటిలో ప్రమాదాన్ని తప్పించుకున్నాయి. వాహనదారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా స్వల్ప గాయాలతో బయటపడడంతో వాహనదారులు చుట్టుపక్కల వారు ఊపిరి పీల్చుకున్నారు. ప్రాణాలు పోతే తప్ప ఎవరు పట్టించుకోరని ఆవేదన చెందారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ ప్రమాదకరమైన మలుపును సందర్శించి ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలని వాహనదారులు స్థానికులు కోరుతున్నారు.

లేపాక్షి పంచాయతీకి రూ.40 లక్షల ఆదాయం

విశాలాంధ్ర-లేపాక్షి లేపాక్షి పంచాయితీ కార్యాలయంలో వారపు సంత, బస్టాండులో ఫీజులు వసూలు చేయుటపై సోమవారం ఉదయం గ్రామ సర్పంచ్ ఆదినారాయణ అధ్యక్షతన బస్టాండులో ఫీజులు వసూలు చేయడం కోసం నిర్వహించిన వేలం పాటలో పంచాయితీకి రూ. 40 లక్షలు ఆదాయం చేకూరింది. 2025-2026కు సంబందించి బస్టాండులలో ఫీజులు వసూలు చేయడం కోసం వేలం పాట నిర్వహించగా అందులో 15 మంది వేలం పాటలో పాల్గొన్నారు. లేపాక్షి గ్రామానికి చెందిన శంఖరరెడ్డి వేలంలో రూ. 72.20 లక్షలు హెచ్చు పాట పాడి వేలంను దక్కించుకున్నారు. అదేవిధంగా వారపు సంతకు వేలం పాట నిర్వహించగా ఇందులో 7 మంది వేలం పాటలో పాల్గొన్నారు. అయితే లేపాక్షి గ్రామానికి చెందిన సురేష్ అనే అతను రూ.3.26 లక్షలు హెచ్చు పాట పాడి వేలంను దక్కించుకున్నారని ఈఓఆర్డి ఆనందకుమార్ పేర్కొన్నారు. అయితే 2023-2024లో రూ.50.02 లక్షలు, 2024-2025లో 9 నెలలకు రూ.32.25 లక్షలు వేలం పాటను దక్కించు కోవడం జరిగిందన్నారు. ఈ వేలం పాటలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా హిందూపురం రూరల్ సిఐ జనార్థన్ పర్యవేక్షణలో యస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

రైతాంగాన్ని ఆదుకుని సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అడపాల వేమ నారాయణ

విశాలాంధ్ర, పుట్టపర్తి:- ఆంధ్రప్రదేశ్ రైతాంగాన్ని ఆదుకుని సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అడపాల వేమ నారాయణ సోమవారం ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అడపాల వేమనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం 2019 ప్రకారం ప్రతి కౌలు రైతుకి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఆ కార్డులో భూ యజమానులు సంతకం చేయాలని, నిబంధనలు ఉండడంతో యజమానులు కౌలు రైతులకు సహకరించడం లేదన్నారు. కేవలం బినామీల ద్వారానే ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్నారని ,గతంలో ప్రభుత్వాలు నియమించిన ప్రొఫెసర్ రాధాకృష్ణ కమిటీ కౌలు రైతులు మీద అధ్యయనం చేసి రాష్ట్రంలో దాదాపు 32 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని ,అందులో ఎటువంటి భూమిలేని కౌలు రైతులు 8 లక్షల మంది దాకా ఉన్నారని,కోస్తా ప్రాంతంలో 80 నుండి 90 శాతం రాయలసీమలో 60 శాతం ఉత్తరాంధ్రలో 70 శాతం మంది ఉంటారని అధ్యయనములో నివేదిక సమర్పించడం జరిగిందన్నారు. వీరందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాల్సి ఉందని,గుర్తింపు కార్డులు పొందిన వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం సాగు చేస్తున్న భూమి యొక్క దామాషాను బట్టి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రెండు లక్షల వరకు హామీలేని పంట రుణాలు ఇవ్వాలి గుర్తింపు కార్డులు లేని రైతులకు కౌలు మిత్ర గ్రూపులు ఏర్పాటు చేసి వడ్డీ రాయితీ పంట రుణాలు అందించాలన్నారు. ధర్మాదాయ దేవాదాయ భూములను సాగు చేసే కవులు రైతులకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ సమానంగా వర్తింప చేయాలన్నారు. గ్రామసభల ద్వారా భూ యజమానులతో సంబంధం లేకుండా కౌలు రైతులను గుర్తించి కౌలు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి వీటన్నింటి సాధన కోసం భవిష్యత్తులో రైతు సంఘం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అడపాల వేమనారాయణ ,చౌడప్ప యాదవ్, కాశీ విశ్వేశ్వరయ్య కౌలు రైతులు రామయ్య, మల్లప్ప , వెంకటప్ప ,చంద్ర, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల కబంధ హస్తాల నుండి చెరువు భూములను కాపాడండి

తహసీల్దార్, ఎంపిడివోకు సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల కేంద్రానికి సమీపంలోని దేవర చెరువు కబ్జాకు గురైందని, అంతే కాకుండా మండల పరిధిలోని పెద్ద చెరువు, ధనియాని చెరువు తదితర అన్ని చెరువులను కబ్జాదారుల కబంధ హస్తాల నుండి కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి జి.రమణ, నాయకులు సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో తహసీల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపిడివో అంజినప్పకు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా దేవర చెరువు కి సంబంధించిన సర్వే నంబర్ 580లో 61 ఎకరాల 58 సెంట్లు భూమి విస్తీర్ణం కలిగి ఉన్నట్లు రికార్డులు పేర్కొంటున్నాయని,కాని క్షేత్ర స్థాయిలో చెరువు విస్తీర్ణం సగానికి సగం పైగా కబ్జా చేసుకున్నారని తెలిపారు. చెరువులు కబ్జాకు గురైతే నీరు నిలువ లేకుండా పోవడమే కాకుండా,వ్యవసాయానికి,పశువులకు నీరు లేకుండా పోతుందని, చెరువుల విస్తీర్ణం రోజురోజుకు తగ్గిపోతుండటంతో బోరు బావుల్లో నీరు తగ్గిపోయి పంటలు పండించే రైతులు తీవ్రంగా నష్ట పోయే ప్రమాదం ఉందని తహసీల్దార్‌కు తెలిపారు. చెరువు ఆక్రమణలపై ఇదివరకే గతంలో ఉన్న తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కబ్జాదారుల నుండి భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం భావ్యం కాదని, చెరువులకు సంబంధించిన భూములను సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి కబ్జాదారుల నుండి చెరువు భూములను కాపాడాలని రైతుల పక్షాన సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో అనుబంధ పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ఉప కార్యదర్శి గంగులప్ప,జిల్లా మహిళా గౌరవ కార్యదర్శి ఆదిలక్ష్మమ్మ పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారుల పట్ల నేరాలపై ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర పుట్టపర్తి:- మహిళలు చిన్నారుల నేరాలపై శక్తి టీం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రత్న తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో శక్తి టీం లోగోను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి రత్న మాట్లాడుతూ శక్తి టీం సభ్యులు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రధాన కూడళ్లు, హెూటల్లు బస్టాండ్లు, ఇతర రద్దీగా ఉన్న ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండి మహిళలు, చిన్నారుల పట్ల నేరాలపై ప్రత్యేక నిఘా ఉంచుతారన్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టడంలో కృషి చేస్తారన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండేలా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఎక్కడ నుంచైనా శక్తి యాప్ ద్వారా సమస్యను తెలియజేయవచ్చని సూచించారు. శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విపత్కర పరిస్థితులలో శక్తి టీం సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని మహిళలను రక్షిస్తుందని వెల్లడించారు.

మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించండి

విశాలాంధ్ర -ధర్మవరం : మీటర్ రీడర్ రీఛార్జ్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ ఆయన మేము సంస్థను నమ్ముకుని గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న, అయితే ఈరోజు రీఛార్జ్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోయే అవకాశం చాలా ఎక్కువగా ఉన్నాయని, కనుక మీటర్ రీడర్స్ అందరూ రాష్ట్రవ్యాప్తంగా మహాసభ తరువాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అందులో భాగంగా మీటర్ రీడర్స్ కార్మికులు ఏఐటీయూసీ ధర్మవరం నాయకులు, ఎర్రమ శెట్టి రమణ ఆధ్వర్యంలో 18న డీఈ ఆఫీస్ కార్యాలయం ఎదుట ధర్నా, అలాగే మార్చి 20 న ఎస్సీ కార్యాలయం ఎదుట ధర్నా, 24న కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించడం, 27న సీఎండి కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీటర్ రీడర్ సమస్యలు పరిష్కారం కానీ ఎడల తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. మీటర్ రీడర్స్‌కి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఎస్కో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని కోరారు.

చేనేతలను దగా చేసిన ప్రభుత్వం

విశాలాంధ్ర-ధర్మవరం : చేనేత కార్మికులకు రాష్ట్ర బడ్జెట్లో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో అంబేద్కర్ విగ్రహం దగ్గర అర్ధనగ్న ప్రదర్శన ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా కార్యదర్శి బుడగ వెంకటనారాయణ మాట్లాడుతూ ఎన్నికల ముందు చేనేత కార్మికులకు అన్ని విధాలా ఆదుకుంటామని, చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రద్దు చేస్తామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తామని సొసైటీలకు ఆప్కో ద్వారా ఇవ్వవలసిన బకాయిలు తీర్చడానికి నిధులు కేటాయిస్తామని, దుర్భర పరిస్థితుల్లో ఉన్న చేనేత కార్మికులకు అండగా ఉంటామని, ఉపాధి మెరుగుపరిచి అప్పుల బాధలు లేకుండా ఆదుకుంటామని అనేక వాగ్దానాలు చేసిన నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్ ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపుల్లో 2000 కోట్లు కేటాయించి ఆదుకుంటారని ఆశించిన నేతన్నలకు నిరాశ మిగిలింది అని దుయ్యబట్టారు .కేవలం 138 కోట్లు కేటాయించి ఇచ్చిన హామీలు ,విస్మరించారని, గత ప్రభుత్వం ఇచ్చిన నేతన్న నేస్తం 24 వేల రూపాయల పథకాన్ని రద్దు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే చేనేత వస్త్రాలకు రిబేట్ ఇచ్చి సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని ,చేనేతకార్మికులకు రెండున్నర సెంట్లు స్థలంలో వర్క్ షెడతో కూడిన ఇల్లు నిర్మించి ఇవ్వాలని ,అర్హులైన చేనేత కార్మికులకు ముద్ర రుణాలు,చేనేత పింఛన్లు ఇవ్వాలని ,చేనేత కార్మికులకు ప్రత్యేకంగా హెల్త్ స్కీమ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ. ఉపాధ్యక్షులు చెన్నంపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేనేతల ఆత్మహత్యలు వలసల నివారణకు, ధర్మవరంలో చేనేతలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నంపల్లి శ్రీనివాసులు, విజయభాస్కర్, చేనేత నాయకులు ఆదినారాయణ, శ్రీనివాసులు, శ్రీధర్,బాల రంగయ్య, కొండ, పెద్దకోట్ల గణేష్, కేశవ, రమణ, రమేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

హిందూ సంస్కృతిని ఇనుమడింపజేస్తా

విశాలాంధ్ర -ధర్మవరం : హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ఇనుమడింప చేయడమే నా లక్ష్యమని పోలవరపు లక్ష్మీ చౌదరి తెలిపారు. పోలవరపు లక్ష్మీ చౌదరి ఆరవ తరగతి చదువుతూ, తన నాలుగు సంవత్సరాల వయసు నుండే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను, భరతనాట్యం, కూచిపూడి, పాటలు, దేవుని పాటలు, రామాయణం, భారతంలోని పద్యాలను అవలీలగా తెలిపేవారు. లక్ష్మీ చౌదరి ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు అనంతశయన, కీర్తి చౌదరి చదువుతో పాటు నాట్యం పాటలు గేయాలు పద్యాలను ప్రోత్సహించారు. ఎన్నోచోట్ల 20కి పైగా అవార్డులు పొందారని తల్లిదండ్రులు తెలిపారు. అనంతపురం, హైదరాబాద్, కడప, చిత్తూర్ తదితర ప్రాంతాలలో ధర్మవరం పేరును కీర్తి చాటారు. ఇటీవల ఘంటసాల వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కళాజ్యోతిలో తన గంటసాల పాటలను తన రాగంతో ప్రేక్షకులను మైమరిపించింది. ఇటువంటి అవకాశ మిచ్చిన కళాజ్యోతి కమిటీకి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పేద ప్రజలకు కంటి వెలుగు

విశాలాంధ్ర -ధర్మవరం : పేద ప్రజలకు కంటి వెలుగులు ప్రసాదించడమే మా లక్ష్యమని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయ సింహా, కార్యదర్శి నాగ భూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. సోమవారం పట్టణంలోని సాంస్కృతిక మండలిలో ఈనెల 23వ తేదీ ఆదివారం నిర్వహించబడే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు కీర్తిశేషులు కొత్తపల్లి ఉలిక్కిరెడ్డి జ్ఞాపకార్థం భార్య కొత్తపల్లి సరస్వతమ్మ, కోదండరాం లలితమ్మ, కీర్తిశేషులు లక్ష్మీ దేవమ్మ, కృష్ణమూర్తి రావు జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్వహించుచున్నారని తెలిపారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట) ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం ఉంటుందని, కంటి నిపుణుల సలహాలతో కళ్ళల్లో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్లు, ఉచిత రవాణా సౌకర్యం, ఉచితంగా అద్దాలు ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9440929894, 9493361692, 994937590కు గాని సంప్రదించాలని తెలిపారు.

నిష్పక్షపాతంగా సామాజిక తనిఖీ జరపాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మండల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పనుల్లో సామాజిక తనిఖీ కమిటీ సభ్యులు నిష్పక్షపాతంగా అవినీతిని వెలుగులోకి తేవాలని టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రికార్డులలో నమోదు అయిన పనులు సక్రమంగా జరిగాయా? పనులు చేయకనే దొంగ బిల్లులు చేసుకున్నారా?వంటివి నిచితంగా పరిశీలించాలన్నారు. పండ్ల తోటలు పెంపకం యూనిట్లు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించాలన్నారు, ఏదైనా అవినీతి అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు అందితే నిర్భయంగా వాటిని తనిఖీ చేయాలని అన్నారు

30న అగళి ప్రీమియర్ లీగ్ ఫైనల్ టోర్నీ

విశాలాంధ్ర-అగళి : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 30న ఉగాది, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అగళి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఫైనల్స్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏపీ ఎల్ క్రికెట్ లీగ్ మండలంలోనే అతిపెద్ద క్రికెట్ సంబరాలు మార్చి 7న ప్రారంభమైన విషయం తెలిసిందే. ఉగాది పండుగ రోజు సెమిస్, ఫైనల్ మ్యాచ్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు, ముఖ్య అతిథులుగా గ్రీన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు, రూ.30 వేలు ప్రదాత కామరాజు, రూ. 15 వేల ప్రదాత జడ్పీటీసీ ఉమేష్, రూ.10 వేల ప్రదాత ఎస్ ఎల్ ఎన్ వెల్డింగ్ వర్క్స్ మూర్తి ఆధ్వర్యంలో ఫైనల్స్ మ్యాచ్ జరగనున్నట్లు తెలిపారు. టోర్నీ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఐసీడీఎస్ పీడీగా తోట శ్రీదేవి బాధ్యతల స్వీకరణ



విశాలాంధ్ర -పుట్టపర్తి: జిల్లా ఐసీడీఎస్ పీడీగా తోట శ్రీదేవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరులోని ఐసీడీఎస్ డైరెక్టరేట్ కార్యాలయంలో పని చేస్తున్న శ్రీదేవిని శ్రీ సత్యసాయి జిల్లా ఇంచార్జ్ పీడీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. 2008 బ్యాచ్ కు చెందిన శ్రీదేవి అనంతపురం జిల్లా తాడిపత్రి ఏసీడీపీఓగా గతంలో పోస్టింగ్ ఇచ్చారు.అయితే డిప్యూటేషన్ పై డైరెక్టరేట్‌లో పని చేస్తున్న ఆమెను శ్రీ సత్యసాయి జిల్లా ఇంచార్జ్ పీడీగా నియమించారు. ఇప్పటి వరకు ఇంచార్జ్ పీడీగా పని చేసిన ఓ.డి.చెరువు సీడీపీఓ సుధా వరలక్ష్మి నుంచి ఆమె బాధ్యతలు తీసుకున్నారు. అంతకు ముందు కొత్త పీడీ శ్రీదేవి కలెక్టర్ టీఎస్ చేతన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్క అందించగా ఆమెకు కలెక్టర్ చేతన్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త పీడీకి సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ముదిగుబ్బలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మండలంలోని ప్రైవేట్ పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని బస్ షెల్టర్‌లో ముదిగుబ్బ సీఐ శివరాముడు ముఖ్య అతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ఎండలు అధికంగా ఉన్నాయని, ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు విశ్వ భారతి సింగారెడ్డి, వీవీఎస్ నాయుడు, మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ భూములను సెజ్‌లోకి చేర్చకండి

విశాలాంధ్ర-మడకశిర : మండల పరిధిలోని గౌడనహళ్లి, జమ్మానిపల్లి, తురకవాండ్ల పల్లి గ్రామాలకు సంబంధించిన రైతుల వ్యవసాయ భూములను సెజ్(ప్రత్యేక ఆర్థిక మండళ్లు)పేరుతో ప్రభుత్వం సేకరించే ప్రయత్నం చేస్తోందని దీనిని తక్షణమే ఆపాలని వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి తెలిపారు. ప్రస్తుతం పంటలు పండిస్తున్న దాదాపు 2 వేల ఎకరాలు ప్రభుత్వం స్వాధీన పరుచుకుంటుందన్న వార్త విన్న రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ 15 సంవత్సరాల క్రితం ఆర్.అనంతపురం, గౌడనహళ్లి పరిసరాల్లో దాదాపు 1600 ఎకరాలు పరిశ్రమల ఏర్పాటు చేస్తామనే హామీతో ఇలాగే భూమిని సేకరించి ఇప్పటికీ ఒక్క పరిశ్రమను కూడా స్థాపించలేదని ఇప్పుడు మళ్లీ పరిశ్రమల పేరుతో భూములు లాక్కోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. కనీసం వ్యవసాయ ఆధారిత భూములనైన సెజ్‌లోకి చేర్చకుండా అధికారులు చొరవ చూపాలన్నారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రతినెల పదివేల రూపాయల భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రైవేట్ డిగ్రీ కళాశాలల కమిటీ ఏకగ్రీవం

విశాలాంధ్ర-కదిరి టౌన్ :అనంతపురం నగరంలోని నలంద డిగ్రీ కళాశాలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 69 ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కదిరి పట్టణంలోని బ్లూ మూన్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మంచి శివ శంకర్‌ను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమస్యలపై కలిసిమెలిసిగా ముందుకు వెళ్లి పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు పెద్ద రాసు భక్తవత్సలం, ఉపాధ్యక్షులు కే బి చౌదరి, సెక్రటరీ మంచి శివశంకర్, జాయింట్ సెక్రెటరీ వేణుగోపాల్, కోశాధికారి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు డాక్టర్ సుబ్బారావు ,డాక్టర్ వనజ, డాక్టర్ బసయ్య, రాము లను ప్రైవేట్ కళాశాల యాజమాన్య సభ్యులు అభినందించారు.

పంటలు ఎండిపోతున్నాయి నీరివ్వండి,..

విశాలాంధ్ర-చిలమత్తూరు : మండల పరిధిలోని కోడూరు గ్రామంలో చెరువు కింద పంటలు పండిస్తున్న పొలాలకు నీరు వదలాలని ఆ గ్రామ రైతులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిప్యూటీ తాసిల్దార్ జగన్నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కోడూరు చెరువు కింద మొక్కజొన్న, రాగి, వరి పంటలు పండిస్తున్నామని, ఎండలు తీవ్రమవడంతో వేసిన 100 ఎకరాలు వరకు కుషావతి నదిలో ఉన్న నీటి ద్వారా నీటిని పంటలకు అందించుకుంటూ ఉండేవాం మన్నారు. ఆ నదిలో కూడా ఇప్పుడు నీరు ఇంకిపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో ఉన్న నీటిని కుశావతి నదిలోకి వదిలి పంటలు ఎండిపోకుండా కోడూరు చెరువు ద్వారా నీటిని అందించాలని కోరారు.

ముక్కడంపల్లిలో నీటి సమస్యను తీర్చండి

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని ముక్కడంపల్లి గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను తీర్చాలని గ్రామ మహిళలు వేడుకొంటున్నారు. ఎస్సీ కాలనీలో గత నెల రోజులకు పైగా నీటి సమస్య ఉందని పేర్కొన్నారు. ముక్కడంపల్లి గ్రామంలో త్రాగునీటి కోసం బోరు వేయించారు. కానీ మోటారు బిగించకపోవడం తో తాము తాగునీటికోసం పడరానిపాట్లు పడుతున్నామని అధికారులు చొరవ తీసుకొని నీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

పారిశుధ్య కార్మికుడి మృతికి సంతాపం

విశాలాంధ్ర-గుడిబండ : మండల పరిధిలోని ముత్తుకూరు పంచాయతీలో చెందిన పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న కె.కె.పాళ్యం గ్రామానికి తిప్పేరుద్రప్ప (60) సోమవారం అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ జగదాంబ క్రిష్టప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

పాఠశాలల విలీనం ఆపాల్సిందే..

విశాలాంధ్ర -చిలమత్తూరు : స్థానిక రెవెన్యూ కార్యాలయం లో సోమవారం పాఠశాలల విలీనంను ఆపాల్సిందేనని ఏఐడీఎస్ఓ(ఆల్ ఇండియా డెమొక్రటిక్ విద్యార్థి సంఘం) సురేష్, పూజితల ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్‌కు వినతిపత్రం అందజేశారు, కొత్త చామలపల్లి, సంజీవరాయన పల్లి, పాఠశాలల 3,4,5 తరగతుల విద్యార్థిని విద్యార్థులను పాత చాములపల్లి పాఠశాలలో విలీనం చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీంతో పలువురికి విద్య కుంటపడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం పాఠశాలకు అవసరమైన నిధులు కేటాయించి, సౌకర్యాలు కల్పించాలని, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని 34 వార్డు రాజేంద్రనగర్‌లో నివాసముంటున్న మంగళ లక్ష్మీనారాయణ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సమాచారం అందుకున్న మదీనా మజీద్ కమిటీ, మదీనా వెల్ఫేర్ కమిటీ వారు నాగూరు హుస్సేన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మదీనా మజీద్ ముత్తు వల్లి నాగూర్ హుస్సేన్, అల్తాఫ్, అయుక్మన్, టింకర్ కాజా, సలీం ఖాన్, అబ్దుల్ అజీత్, ఇలా హిచాంద్ బాషా, అమీర్ ఖాన్, ఇనాయతుల్ల, సేక్షావలి, ఎజాజ్ పాల్గొన్నారు

కన్నా వెంకటేష్‌కు డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-ధర్మవరం : పొన్నూరు కిరాణా అసోసియేషన్ కళ్యాణ మండపంలో ఆదివారం మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ 9వ వార్షికోత్సవం సందర్భంగా అసోసియేషన్ చైర్మన్ టి.ఉమా శంకర్, ప్రముఖ కవి రచయిత రంగు శెట్టి రమేష్, ఉద్యోగ రాజకీయ విశ్లేషకులు చందు సాంబశివరావు, స్థానిక నాయకులు పార్వతి నాయుడుచేతుల మీదగా డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారాన్ని ధర్మవరం పట్టణానికి చెందిన రజినీ ట్రస్ట్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ అందుకున్నారు. ఈ అవార్డు మా మిత్రులు శ్రేయోభిలాషులకు అంకితమన్నారు. ఐదేళ్లుగా రక్తదాన శిబిరాలు, తలసేమియా చిన్నారులకు రక్తదానం, నిరుపేద నిత్యావసర సరుకులు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించానన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 18, మార్చి 2025

అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

విశాలాంధ్ర - అనంతపురం : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, రామ్మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 380 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వేసవికాలంలో ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎక్కడైనా తాగునీటి పైప్లైన్లు పగిలితే వెంటనే అవసరమైన చోట మరమ్మతులు చేసే విధంగా చూడాలని, ఎక్కడ తాగునీటి కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట్ల నీటి పరీక్షలు నిర్వహించాలని, పంచాయతీ, మున్సిపాలిటీ, ఆర్డబ్ల్యూఎస్, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులు వైద్యాధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల వద్ద ఓఆర్ఎస్ పాకెట్లు, అత్యవసర మందులు తగినన్ని ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అలాగే బస్టాండ్లు ఆసుపత్రులు, రైతు బజార్, దేవాలయాలు, మీసేవ, ముఖ్యమైన కూడళ్లలో తాగునీటి సౌకర్యం కల్పించే విధంగా చూడాలని, పంచాయతీ, మున్సిపల్ అధికారులకు సూచించారు. పశువులకు నీటి సౌకర్యాలను కల్పించేందుకు గ్రామపంచాయతీ లేదా మండల, ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి చేసే అవకాశం ఉందా లేక నిధుల కొరత ఉంటే వెంటనే అధికారులు తన దృష్టికి తీసుకురావాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా నిధులు మంజూరుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాతావరణ పరిస్థితులని, ఉష్ణోగ్రత వివరాలను ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాలలో తెలియజేయాలని డిఐపిఆర్ఓకి ఆదేశించారు.

గాంధీ హరిజన హాస్టల్ భూమి కాపాడండి



విశాలాంధ్ర-ఉరవకొండ : పట్టణంలో శ్రీ గాంధీ హరిజన హాస్టల్ స్థలాన్ని కాపాడాలని కోరుతూ ఈనెల 24వ తేదీ ఉరవకొండ తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హాస్టల్ కమిటీ సభ్యులు తెలిపారు. ఆందోళనకు సంబంధించిన కరపత్రాలను సోమవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ "హరిజనోద్ధారణ పిలుపు "మేరకు దళితులకు విద్యను అందించుటకు 1941 సంవత్సరం లో సర్వే నెంబర్ 533-బీ, ఏసీ. 1.95 ఎకరాలభూమిని 400 రూపాయలకు గిరసాల. తిప్పమ్మ, బీమక్క నుండి కొని గాంధీహరిజనహాస్టల్ పేరుమీద రిజిస్ట్రేషన్ చేసియున్నారు. (డాక్యూమెంట్ 1170/1941) ఈహాస్టల్లో వేలాదిమందిదళితులు చదువుకొని అభివృద్ధి చెందివున్నారు. వేలమంది దళితులలో వెలుగులు నింపిన హాస్టల్ స్థలాన్ని కొంతమంది ద్రోహులు 1992 సంవత్సరములో దొంగమార్గంలో కబ్జాచేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు. కబ్జాదారులనుండి స్థలాన్ని కాపాడుకోవడానికి 24న ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయం ముట్టడికి హరిజనులు వేలాదిగా తరలిరావాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సజావుగా పది పరీక్షలు..

విశాలాంధ్ర-గుత్తి : మున్సిపాలిటీ పరిధిలో ఐదు పరీక్ష కేంద్రాలలో సోమవారం మొదటిరోజు సజావుగా పదోతరగతి పరీక్షలు జరిగాయని మండల విద్యాధికారి రవి నాయక్ తెలిపారు. ఎంఈఓ రవి నాయక్ మాట్లాడుతూ గుత్తి మండల వ్యాప్తంగా మొత్తం 1566 మంది విద్యార్థులకు గాను ,1535 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 31 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు,ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు పరీక్షలు జరగడం జరిగిందని తెలిపారు.ముందుగా పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బంది,పరీక్ష సిబ్బంది విద్యార్థులను క్షుణంగా తనిఖీ చేసి లోపలకి అనుమతించారు.పరీక్ష కేంద్రాల వద్ద సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేశారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలో పదో తరగత పబ్లిక్ పరీక్షలు సోమవారం సజావుగా ప్రారంభమ య్యాయి. బొమ్మనహాళ్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రతిభ ఇంగ్లిష్ మీడియం పాఠశాల, ఉద్దేహాళ్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. మొదటి రోజు 874 మంది పరీ క్షలు రాయాల్సి ఉండగా, 860 మంది పరీక్ష రాశారు. 14మంది గైర్హారయ్యారని ఎంఈఓ మల్లికార్జునతెలిపారు.

కర్నాటక విజ్ఞాన విహార యాత్రకు కేజిబివి బాలికలు ఎంపిక

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరులో ఈ నెల 20, 21 తేదీలలో జరిగే విజ్ఞాన విహార యాత్రకు మండల కేంద్రంలోని కేజీబివిలో 8 వతరగతి చదువుతున్నా ఆర్.పూజిత, కె. జయలక్ష్మి విద్యార్థులు ఎంపిక అయ్యినట్లు ప్రిన్సిపల్ కమలమ్మ తెలిపారు. జనవరి 2 తేదీన మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్ లో జిల్లా స్థాయికి ఎంపిక అవడంతో ఫిబ్రవరి 3న జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి నుండి అంతర్రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం హర్షణీయం అని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అన్నారు.

పది పరీక్షలకు విద్యార్థులు గైర్హాజరు



విశాలాంధ్ర-ఉరవకొండ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి ఉరవకొండ పట్టణంలో ఐదు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మొదటి రోజు మొత్తం విద్యార్థులు 1099 విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా1069 మంది విద్యార్థులు హాజరయ్యారు. మరో 30 మంది విద్యార్థులు గైర హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

వైభవంగా ఎర్రిస్వామి రథోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం వై.రాంపురం గ్రామంలో ఎర్రిస్వామి రథోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, పూజలను చేశారు. అనంతరం సాయంత్రం ఉత్సవమూర్తులను రథంపై అధిష్టింపజేశారు. రథాన్ని ఆలయం నుంచి బొడ్రాయి వరకు లాగారు. రథంపైకి భక్తులు అరటిపండ్లు విసిరి మొక్కులు తీర్చుకున్నారు. రథాన్ని తిరిగి యథాస్థానానికి చేర్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉరవకొండ పోలీసులు గట్టి బందోబస్త్ నిర్వహించారు. రథోత్సవం తిలకించడానికి వివిధ ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

పది పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం రూరల్ సిఐ నాగేంద్ర,తహసీల్దార్ దేవేంద్ర నాయక్,ఎంపిడివో అంజినప్ప తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్ష రాసే సమయంలో ఎవరు ఆటంకం కలిగించరాదని,నూరు మీటర్లకు వెలుపల 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పోలీసులు దీనిపై దృష్టి సారించి ఇతరులెవరు పరీక్షా కేంద్రం వద్దకు చేరనీయరాదని తెలిపారు. కాపీలు రాస్తే డిబార్ చేస్తామని,నిజాయితీగా పరీక్షలు రాసి తల్లిదండ్రులకు,చదువు చెప్పిన ఉపాధ్యాయులకు,మండలానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

ఎస్బిఐ వ్యక్తిగత ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -ధర్మవరం : ఎస్బిఐ బ్యాంకు వారి వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రధాన శాఖ ఎస్బిఐ మేనేజర్ పి. సందీప్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సంవత్సరానికి కేవలం 2000 రూపాయలు (రోజుకు కేవలం 6 రూపాయలతో) పాలసీకి డబ్బు కట్టాలని తెలిపారు. దీనివల్ల 40 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదం వల్ల గాని,కరెంటు షాక్ వల్ల కానీ ,వరదలు వల్ల కానీ, భూకంపం వల్ల కానీ, పాము కాటు వల్ల కానీ, తేలు కాటు వల్ల గాని ఈ ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. అంతేకాకుండా పాలసీదారునికి ప్రమాదం సంభవిస్తే నామినీకి 40 లక్షల రూపాయలు బీమా నగదు పొందగలిగే అవకాశం ఉందని తెలిపారు. ఎస్బిఐ ప్రజల సేవలో నిరంతరం ఉంటూ సేవలు చేయడం జరుగుతోందని తెలిపారు. ఇటువంటి పాలసీ సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - శ్రీ సత్యసాయి : సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ అమలులో భాగంగా పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతన్ పాల్గొని ప్రజల నుంచి 234 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, సిపిఓ విజయ్ కుమార్, డి ఆర్ డి పి డి నరసయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారువచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రగతి స్వర్ణాంధ్ర ఏ2047 దిశగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో ఉన్న20 శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి మోడల్- ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం ద్వారా టాప్ 10% తెలుగు ప్రవాసుల అధిక సంపన్న వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి శ్రీకారం కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యం సంప్రదింపుల మార్చి 9 నుండి మార్చి 25 వరకు మీ విలువైన అభిప్రాయాన్ని తెలియజేయడానికి పోస్టర్లోని క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయవచ్చునని తెలిపారు.అగ్రి స్టాక్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు తనకల్లు, ధర్మవరం మండలాల్లో రైతు నమోదులో ఎక్కువ పెండింగ్ ఉంది. మీ లాగిన్‌లలోని అన్ని పెండెన్సీలను క్లియర్ చేయాలని తాసిల్దారులను ఆదేశించారు. త్వరలో విజయవాడలో నిర్వహించే కలెక్టర్ల సమావేశం నోట్స్ జిల్లా లోనఅన్ని శాఖలు సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారునియోజకవర్గ దృక్పథ ప్రణాళిక రాష్ట్ర గమనికల వివరాలను జిల్లా సమూహంలో ఇప్పటికే పంచుకున్నారు మరియు మండల వారీగా డేటాను కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ సుదర్శన్, ల్యాండ్ సర్వే విజయశాంతి భాయ్ రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, తిపేంద్ర నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, జిల్లా క్రీడల శాఖ అధికారి ఉదయ్ కుమార్, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , వరలక్ష్మి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయండి

విశాలాంధ్ర -ధర్మవరం : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కంటెంట్ ఆయాలు, స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆర్డీవో మహేష్ కు వినతిపత్రాన్ని సిఐటియు నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. ఎస్ వెంకటేష్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, సిఐటియు మండల కన్వీనర్ జె వి రమణ, సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష,, కో కన్వీనర్ టీ అయ్యుబుఖాన్, మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న కంటెంట్ ఆయాలకు కేవలం 4000 రూపాయలతో గౌరవేతరమిస్తూ, స్వచ్ఛభారత్ కార్మికులకు కేవలం 6000 రూపాయలు ఇస్తూ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటూ పని భారం పెంచుతున్నారని, పెరుగుతున్న నిత్యవసరస్థుల ధరలకు అనుగుణంగా వారికి జీతభత్యాలు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత కలదని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాల ని, వారి వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం 300 మంది విద్యార్థులకు ఒక ఆయాను కేటాయించడం చాలా బాధాకరమని, 50 మంది పిల్లలకు ఒక ఆయాని కేటాయించాలని ,ఆ విధంగా కార్మికుల సంఖ్యను పెంచాలని గ్రీవెన్స్ డే సందర్భంగా ఆర్డీవోకు వివరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, ఎస్ హైదర్ వలీ, చౌడమ్మ, జయమ్మ, వరలక్ష్మి, అంజనమ్మ, లక్ష్మీదేవి, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలి..

విశాలాంధ్ర-గుంతకల్: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక హంపిరెడ్డి భవన్ నుండి ఉపాధి హామీ స్కూటర్ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసులు.. గుంతకల్లు మండలంలోని నెలగొండ, వెంకటంపల్లి గ్రామాలలోని ఉపాధి హామీ కూలీల పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు మండలంలో నాలుగు గ్రామాల్లో మాత్రమే ఉపాధి పనులు కల్పించారని, రెండు గ్రామాలు మాత్రమే ఆన్లైన్‌లో నమోదు చేశారన్నారు. చేసిన పనులకు మూడు నెలల నుండి సుమారుగా 10,11 వారాలు బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా సుమారుగా 50 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయ న్నారు. ఎండలు పెరిగిన దృష్ట్యా పనులు చేసేచోట టెంటూ, మెడికల్ కిట్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వెంటనే ఉపాధి హామీ కూలీలందరకు గడ్డపార, పార, గంప ఉచితంగా ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు అదనపు వేతనాలు, ఆటో చార్జీలు, గడారు పదును కోసం వంద రూపాయలు సమ్మర్ అలవెన్సులు ఇవ్వాలన్నారు మార్చి చివరిలోపు వంద రోజులు పూర్తి చేసుకోవాలని ఇప్పటివరకు 50% కూడా పూర్తి చేయలేదన్నారు. ఉపాధి హామీ సిబ్బంది అందుబాటులో ఉండడం లేదన్నారు. కూలీల సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 20, 21వ తేదీన ఎక్కడికి ఎక్కడ గ్రామ సచివాలయల దగ్గర ఆందోళన చేస్తామని, అప్పటికీ ప్రభుత్వం స్పందించక పోతే ఏప్రిల్ మొదటి వారంలో కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మారుతి ప్రసాద్, కసాపురం రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాము నాయక్, భాష, మండల సభ్యులు సురేంద్ర, ఈరన్న, నాగరాజు, సాగర్, సుదీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలి



విశాలాంధ్ర-ఉరవకొండ : హంద్రీనీవా కాలువ ను 6 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలని, పంట కాల్వలు తవ్వి ఆయకట్టు కు నీరు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఉరవకొండ మండలం ఇంద్రావతి, ముస్టూరు గ్రామాల్లో జరుగుతున్న కాలువ పనులను నాయకులు రంగారెడ్డి, మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటేష్, మురళి, రామాంజనేయులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు ప్రారంభించడాన్ని సిపిఎం స్వాగతిస్తుందన్నారు. అయితే ఎన్నికల ముందు కూటమి నేతలు ఇచ్చిన పది వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయకుండా పాత డిజైన్ 3850 క్యూసెక్కుల కంటే కుదించడం రైతులకు శాపంగా మారుతుంది. రైతులు కోరుతుంది ఒకటైతే ప్రభుత్వం మరొకటి చేస్తుందన్నారు. మొదటి దశ కాలువ వెడల్పు పనులు పాత డిజైన్ కే చేయడం సరికాదన్నారు. హంద్రీనీవాను వెడల్పు చేయకుండా అత్యంత వెనకబడిన అనంతపురం, సత్యసాయి జిల్లాలను ఎలా అభివృద్ధి చేస్తారని ఆయన ప్రశ్నించారు. సీమ అభివృద్ధికి సాగునీటి వనరుల అభివృద్ధి కీలకమన్నారు. కృష్ణా జలాల కోసం అనేక పోరాటాల ఫలితమే హంద్రీనీవా నీరు. 2012 నుంచి జీడిపల్లికి కృష్ణా జలాలు వస్తున్నాయి. ప్రస్తుతం వస్తున్న 40టీఎంసీలు కాకుండా అదనంగా నీరు ఇస్తామని ఎన్నికల ముందు ప్రధాన రాజకీయ పార్టీలు హామీలు ఇచ్చాయి. మూడు నాలుగు సంవత్సరాల కు ఒకసారి వచ్చే వరదల నీరు రాయలసీమ భూములకు ఇవ్వాలంటే కాలువ వెడల్పు తప్పా మరో మార్గం లేదని శ్రీశైలం ప్రాజెక్టు నుండి అక్రమంగా తరలిస్తున్నారని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి. ఈ స్థితిలో కాలువ వెడల్పు చేయకపోతే ఇప్పుడు వస్తున్న నీటికీ కూడా ప్రమాదం వస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హంద్రీనీవా సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కులు చేస్తామని టెండర్లు పిలిచారు. ప్రస్తుత ముఖ్యమంత్రి పది క్యూసెక్కుల నీరు తెస్తామని చెప్పారు. ఆ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీలు పూర్తి చేసి ఆయకట్టును స్థిరీకరించాలన్నారు. ఆర్థిక శాఖ మంత్రి స్పందించి ముఖ్యమంత్రి తో సానుకూల నిర్ణయం ప్రకటింప చేయాలన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

విశాలాంధ్ర - పుట్టపర్తి : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి 50, ఫిర్యాదులు అందజేశారు. ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పుట్టపర్తి డీఎస్పీ విజయకుమార్, మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక..

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ తుది నివేదికను సమర్పించుటకు ప్రజావేదిక మంగళవారం ఉదయం 10 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు తప్పకుండా హాజరవ్వాలని కోరారు.

దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలు

విశాలాంధ్ర -బొమ్మనహాళ్ : బాటసారులకు కార్యలయాలకు వచ్చే వారికి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ప్రారంభించినట్లు బొమ్మనహాళ్ తాహసీల్దార్ మునివేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయ అవరణంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అదేశాల మేరకు చలివేంద్రాన్ని రెవిన్యూ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. బాటసారులకు, కార్యాలయలకు వచ్చే వారికి చలివేంద్రాలు కొంత ఉపశమనం కలిగిస్తాయన్నారు. వడ దెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్యూపిటి తాహసీల్దార్ శ్యామ్, రెవిన్ ఇన్స్పెక్టర్ బాలక్రిష్ణ తదితరలు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో కోడూరు సోమశేఖర్ రెడ్డి, భార్య సరస్వతి చిన్న కుమారుడు చైతన్య కుమార్ రెడ్డి 23వ పుట్టినరోజు సందర్భంగా అగాపే ఆశ్రమంలో సోమవారం అన్నదానం చేశారు.అన్నలు నవీన్ కుమార్ రెడ్డి,శశి కుమార్ రెడ్డి, మామ రంగారెడ్డి, అత్త ఉషాకుమారి, అవినాష్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు. ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా చైతన్యకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

లేపాక్షి ఆలయ సందర్శన

విశాలాంధ్ర -లేపాక్షి : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రాంత ప్రచార శ్రీ ఆదిత్య జి విభాగ్ సంపర్క్ ప్రముఖ శ్రీ శుబ్బరాజు గుప్తా సోమవారం మధ్యాహ్నం లేపాక్షి ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పురావస్తు పరిశోధకులు శ్రీమైనాస్వామి ఆలయ విశిష్టతను శిల్పకళ సంపద చరిత్రను వారికి సున్నంగా తెలిపారు. అనంతరం తీర్థప్రసాదాలు అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా కర్యవహ శ్రీ అశోక్ జి మండల అధ్యక్షులు ఎం నరసింహమూర్తి, పరమేష్, గురుమూర్తి, బద్రి, బాబు ప్రసాద్, చంద్రశేఖర్ ,కిరణ్ పాల్గొన్నారు.